## జిల్లావార్తలు

5 పేజీ కొరవ

అక్టోబర్ 10 నుండి 17 వరకు జరుగుతుంది. అమెరికాలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉర్మిలా, డాక్టర్ రాంటియానో బృందం కాటరాక్టు రోగులకు పరీక్ష చేసి అమెరికా నుండి తెచ్చిన ఇంట్రాక్యులర్ లెన్స్ ఏర్పాటు చేస్తారు. ఆపరేషన్ చేసిన గంట తరువాత రోగి ఇంటికి వెళ్లి పోవచ్చునట. శిబిరానికి అయ్యే ఖర్చు అమెరికాలో స్థిరపడిన కావలి వాసి డాక్టర్ వెంకట సత్యనారాయణ భరిస్తారు. ఆపరేషన్ల పట్ల ఆసక్తి గల రోగులు కావలి బృందావనం వీధిలోని టంగుటూరి ట్రస్ట్ కార్యాలయంలో సంప్రదించాలని శిబిరం నిర్వాహకులు రామకృష్ణ తెలియ జేస్తున్నారు.

### నెల్లూరుజిల్లా జడ్జి కోర్టులో

O.P. No. 376/95

Between:

In the matter of the minor Battaram Sasi Kumar, Guardian B. Kamalamma alias V. Kamalamma

- Petitioner

Nil - Respondent

#### జనరల్ నోటీసు

పై నంబరు గల కేసులో పై మైనరు పిటీషనరు యొక్క 1/2 share ఆస్తిని అమ్ముటకు గార్డియన్ అయిన తల్లి కమలమ్మ గారు పై కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నది. దాని [illegible] జనరల్ నోటీసు నిమిత్తం 6.9.95 [illegible] వాయిదా వేసియున్నారు. [illegible] వాయిదా రోజు ఉదయం 10 30 గంటలకు పై కోర్టులో ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు వున్న యెడల మీరు స్వయంగా కాని మీ తరఫున వకీలు గారి ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

బి.శ్రీనివాస రావు,
పిటీషనరు తరఫు అడ్వకేటు

### కలిచేడులో త్రాగునీటి సమస్య

కలిచేడు మైకా కార్మికులకు మంచి నీటి సౌకర్యం కొరవడంతో నీటికై ప్రజలు అల్లాడి పోతున్నారు. పూర్వం జిల్లా కలెక్టర్‌గా వుండిన ఎస్.ఆర్. శంకరన్ 1968లో కలిచేడులో బావులు త్రవ్వించి వాటికి మోటర్లు బిగించి మంచి నీటి సౌకర్యాన్ని కల్పించారు. 28 ఏళ్ల క్రితం బిగించిన మోటర్లలో శక్తి తగ్గడంతో, పైపులు లీకేజి కావడంతో నీటి సమస్య తీవ్రమయ్యింది. సంస్థ కమీషనర్ వి.ఎన్. రావు ఈ విషయంలో త్వరితంగానే స్పందించారు. అధిక హార్స్ పవర్ గల మోటారును కలిచేడుకు హైదరాబాదు నుండి పంపారు. కాని స్థానిక ఇంజనీరింగ్ సిబ్బంది వీటి విషయం పట్టించు కోవడం లేదు. జపాన్ ఇంజనీరింగ్ నిపుణులు వచ్చి సమస్య పరిష్కరించాలని జాగు చేస్తున్నారు. ఈ విషయంలో మైనింగ్ వెల్ఫేర్ కమీషనర్ వి.ఎన్. రావు స్పందించి తగిన చర్యలు తీసుకొని కలిచేడు వాసుల దాహార్తిని తీర్చాలి.

### అతిసారాన్ని అదుపులో పెట్టిన కావలి డాక్టర్లు!

బోగోలు మండలం తాళ్లూరు గ్రామంలో ప్రబలిన అతిసార వ్యాధిని కావలి డివిజన్ వైద్య సిబ్బంది కష్టపడి పని చేసి అదుపులో పెట్టారు. డాక్టర్లు టి. కృష్ణారావు, ఎస్. పద్మావతి, ఎస్.వి. రమణ, వై.ఎన్.బి. సుజాత తాళ్లపూడి గ్రామానికి వెంటనే వెళ్లి వ్యాధికి మూల కారణమైన బావిలోని నీళ్లన్నింటినీ తోడించడంతో పాటు, ముందు జాగ్రత్తగా 1000 మందికి వ్యాధి నిరోధక టీకాలు వేసారు. గ్రామంలో సభ నిర్వహించి ఆరోగ్య సూత్రాలను విడమర్చి చెప్పారు. గ్రామంలో 400 మందికి ఈ వ్యాధి సోకితే ముగ్గురు చనిపోయారు.

### కావలి మేజిస్ట్రేట్ వీడ్కోలు సభ!

కావలి అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రసాద రావు జూలై 31 తేది పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా బి. విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన సభ ఏర్పాటు చేసారు. ఆయన మాట్లాడుతూ జీవితంలో పదవీ విరమణ సర్వ సాధారణమని, దాన్ని అందరూ సాదరంగా ఆహ్వానిం చాలన్నారు. అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ కలీమ్ అహ్మద్ రోజ్‌దార్, పలువురు న్యాయవాదులు న్యాయమూర్తి సేవలను ప్రస్తుతించారు. సీనియర్ న్యాయవాది పి. రామకృష్ణ జడ్జిని సన్మానించారు. కార్యక్రమంలో కావలి సబార్డినేట్ జడ్జి బి. శ్యాం ప్రసాద్, పి.డి.ఎం.ఐ. శ్రీనివాసులు ప్రసంగించారు.

### పదవీ విరమణ

అల్లూరు పంచాయితీ కార్యాలయంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తుండిన వి. పుల్లయ్య ఇటీవల పదవీ విరమణ చేశారు. వీడ్కోలు సభలో పంచాయితీ కార్య నిర్వహణాధికారి ఎం. రామయ్య, వుద్యోగులు ఎం. ప్రభాకర రావు, కె. సుబ్బయ్య, పుల్లయ్య సేవలను కొనియాడారు. అనంతరం దుశ్శాలువ కప్పి సత్కరించారు. పుల్లయ్య కరుకైన అధికారిగా పేరు పొందారు.

గు [illegible] వ
2 పేజీ కొరవ

విజయవాడ కేదారేశ్వర రావు పేట వద్ద నెహ్రూకు సారా అడ్డావుంది. ఈ విషయం బహిరంగ రహస్యమే అయినా ఏలే వారే కాబట్టి అడిగే నాథుడే లేరు. విజయ వాడ నుంచి కోస్తా జిల్లాలన్నిటికీ యథేచ్ఛగా సారా సరఫరా అవుతోంది. ఈ విషయాన్ని ప్రజలు ప్రతిపక్షాలు [illegible] మంత్రికి దృష్టికి తెచ్చాయి! [illegible] ఫలితం లేదు.

తెలంగాణా ప్రాంతంలో రాష్ట్ర హోం మంత్రి సారా సరఫరాకు మద్దతు పలకడం మరీ విడ్డూరం, లజ్జా కరం. అయినా తెలుగు వల్లభుడికి చీమ కూడా కుట్టినట్లు లేదు.

రాయలసీమలో అయితే నియోజక వర్గానికి ఒకరు సారా కాంట్రాక్టరు చలామణిలో వున్నారు. గుత్తి ఎమ్మెల్యే గాదె లింగప్ప రాయలసీమ మందుబాబుల దాహం తీరుస్తూ లక్షలు గడిస్తున్నారు. ఈ విషయమై అసెంబ్లీలో మైకు[illegible] విరిగాయి. సభ వాయిదా పడింది. అయినా అధినాయకుడిలో కదలిక లేదు.

ఒక [illegible] సారాను నిషేధించి, దాని పై రావల్సిన ఆదాయాన్నిగండి కొట్టి మరో పక్క తమ్ముళ్లకు తోడ్పడుతూ పసుపు బ్యాంకుల్ని తెరవటానికి అన్న ఉపయోగ పడ్తుండడంతో అది నిజంగా "రామ" రాజ్యమే!

### అంతఃపుర అద్దం

\- ఝనక్

అంతఃపుర అద్దం ముందు నిల్చున్నాక
నన్నునేను నమ్మలేక పోయాను
అద్దంలో కనబడేది నేను... నేనేనా?
అన్న అనుమానం కలిగింది

మునుపు ఇంట్లోవున్న అద్దంలో
నేనెంత అనాకారిగా వున్నానో
తలచుకుంటేనే అసహ్యం వేస్తోంది

ఆ పూరి గుడిసెలో.. ఆ కుగ్రామంలో
ఆ హరికథా భాగవతుడి అద్దం
అంత కంటె ఏం చూపుతుంది?
మరి ఇప్పుడో...!
ఈ అంతఃపుర అద్దంలో నేను
ఎంత అందంగా వున్నానో
చూస్తుంటే నాకే మతిపోతోంది
ఔను! అద్దం అబద్ధం చెబుతోందా!
అన్న అనుమానం కలిగింది
గిల్లుకున్నాను.. చుర్రుమంది
అవును... అనుమానం లేదు
అద్దం ముందున్నది నేనే
నాటి పూరి గుడిసె, అనాకారి, అనామిక
నేటి అంతఃపుర రాజహంస
అప్పుడు గాని తెలీలేదు నాకు
అంతఃపుర అద్దం మహిమ

### పంచాంగం

#### మఖకార్తె

15 తేది మంగళ వారం భారత స్వాతంత్ర దినోత్సవం
17 తేది గురువారం మఖ కార్తె ప్రారంభం
18 తేది శుక్రవారం కృష్ణాష్టమి

#### ఆగస్టు తిథులు

శ్రావణ బహుళ
తే 12 శని విదియ రా.గ. 9.05 వ
తే 13 ఆది తదియ రా.గ. 8.02 వ
తే 14 సోమ చతుర్థి రా.గ. 7.30 వ
తే 15 మంగళ పంచమి రా.గ.7.56 వ
తే 16 బుధ షష్ఠి రా.గ. 7.56 వ
తే 17 గురు సప్తమి రా.గ. 9.00 వ
తే 18 శుక్ర అష్టమి రా.గ. 10.21 వ
స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ

జమీన్‌రైతు
సంవత్సరచందా రూ. 100/-
అర్ధసంవత్సర చందా రూ.50/-
విడిప్రతిరూ. 2/-



## సంస్మరణ

మా అభివృద్ధికి కారకులు, మా తండ్రి

## గున్నంరెడ్డి సుందరరామిరెడ్డి గారు

పరమపదించి 17.8.95 తేదికి ఆరు సంవత్సరాలు పూర్తయినవి వర్ధంతి సందర్భంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

డా.జి.కొండారెడ్డి, డెంటల్ సర్జన్, నెల్లూరు

జి. రఘురామిరెడ్డి

